# చట్టం

సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

నిజామాబాద్
సోమవారం
03.11. 2025

సంపుటి : 16 సంచిక: 36
పేజీలు: 4 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## జగజ్జేత భారత్..

దశాబ్దాలుగా ఊరిస్తున్న ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌ను స్వదేశంలో భారత జట్టు సగర్వంగా ముద్దాడింది. ఆదివారం సుమారు 40వేల మంది అభిమానుల సమక్షంలో నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ఉమెన్ ఇన్ బ్లూ.. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో మట్టికరిపించి కొత్త చరిత్ర సృష్టించింది. భారత్ నిర్దేశించిన భారీ ఛేదనలో సౌతాఫ్రికా.. 45.3 ఓవర్లలో 246 పరుగుల వద్దే ఆగిపోయి తొలి కప్పు కలకు దూరమైంది. ఛేదనలో సారథి లారా వోల్వార్ట్ (98 బంతుల్లో 101, 11 ఫోర్లు, 1 సిక్స్) బ్యాక్ టు బ్యాక్ శతకంతో కదం తొక్కినా మిగిలిన బ్యాటర్లు విఫలమవడం ఆ జట్టును దెబ్బతీసింది. బ్యాట్‌తో మెరిసిన దీప్తి.. బంతితోనూ (5/39) కీలక వికెట్లు తీసి సఫారీల నడ్డి విరిచింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు సాధించింది.

# బస్తీలో మూడు రంగుల జెండా ఎగరడం ఖాయం

- జూబ్లీహిల్స్ చుట్టూ తెలంగాణ రాజకీయం
- పార్టీలు ఉపఎన్నికల ప్రచారం పైనే ఫోకస్
- ప్రచారానికి తొమ్మిది రోజులే సమయం
- నవీన్ యాదవ్ తరఫున రంగంలోకి సీఎం
- కార్నర్ మీటింగ్స్‌తో ప్రజల మధ్యకు వచ్చారు
- నేరుగా వెళ్లి జనంతో మాట్లాడుతున్నారు
- అభివృద్ధికి ఓటు వేయాలని కోరుతున్నారు

తెలంగాణ రాజకీయం మొత్తం జూబ్లీహిల్స్ చుట్టూ తిరుగుతోంది. మూడు ప్రధాన పార్టీలు ఉపఎన్నికల ప్రచారంపైనే ఫోకస్ పెట్టాయి. ఇంకా ప్రచారానికి తొమ్మిది రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి బడా నేతలు బస్తీలో ప్రచారం చేస్తున్నారు. దీంతో వింటర్‌లో పొలిటికల్ హీట్ తారాస్థాయికి చేరుకుంది. ఇప్పటి వరకు మంత్రులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున ప్రచారం చేశారు. ఇప్పుడు రంగంలోకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగారు. కార్నర్ మీటింగ్‌స్‌తో ప్రజల మధ్యకు వచ్చారు. ప్రత్యర్థులపై విరుచుకుపడుతూనే, రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను వారి ముందు పెడుతున్నారు. కేవలం మీటింగ్‌లకే పరిమితం కాకుండా నేరుగా వెళ్లి జనంతో మాట్లాడుతున్నారు. స్థానికంగా ఉండే సమస్యలు ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి మార్గాలు చూపిస్తామంటున్నారు. నవీన్ యాదవ్, అజారుద్దీన్ ఇద్దరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతారని చెప్పుకొస్తున్నారు.

**చట్టం, స్టేట్ బ్యూరో:**

స్థానికంగా ఉండే ముస్లిం ఓటర్లను ఆకట్టుకునేందుకు బీఆర్ఎస్ బీజేపీ కలిసే పని చేస్తున్నాయని వారిని నమ్ముకుంటే కచ్చితంగా ఇబ్బంది పడతారని అంటున్నారు. వారి మాటలకు బోల్తాపడొద్దని హితవు పలుకుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నేతలకు కౌంటర్‌గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో డిపాజిట్ దక్కకుండా ఓడిస్తేనే వారు ఇచ్చిన ఆరు హామీలు కచ్చితంగా అమలు చేస్తారని ప్రచారం చేస్తున్నారు. ఆయన కూడా షేక్‌పేటలో తొలి రోడ్‌షో నిర్వహించారు. బాకీ కార్డులు చూపించి ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు వాటి గురించి నిలదీయాలని చెబుతున్నారు. ఓడిపోతున్నామని తెలిసినందున ఓటర్లను మభ్యపెట్టేందుకు అజారుద్దీన్‌కు మంత్రిపదవి ఇచ్చారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత విజయం ఖాయమైపోయిందని, అయితే మెజార్టీ ఎంత అనేది తేలాల్సి ఉందని అన్నారు కేటీఆర్. కాంగ్రెస్, బీజేపీ ఎంత కలిసి వచ్చినా గెలిచేది లేదని అభిప్రాయపడ్డారు. సాధారణంగా గెలవలేమని చెప్పి రౌడీయిజం చేస్తున్నారని, అందుకే ఆకు రౌడీని పోటీలో నిలబెట్టారని నవీన్ యాదవ్‌ను ఉద్దేశించి కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చి రెండేళ్లు అవుతున్నా ఒక్క ఇంటిని కూడా కట్టి ఇవ్వలేదని, కానీ హైడ్రా పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో చేసిన మంచిని, రెండేళ్లలో కాంగ్రెస్ పాలనలో లోపాలు, అమలు కాని హామీలు ప్రస్తావిస్తూ ఓటర్లను మెప్పించే ప్రయత్నాల్లో కేటీఆర్ ఉన్నారు. ఆ దిశగానే ఆయన ప్రసంగాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌తో ప్రజల్లోకి వెళ్తుంటే... బీఆర్ఎస్ రోడ్‌షోలతో ఆకట్టుకుంటే.... బీజేపీ ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ తప్పులు ప్రజలకు తిప్పలు అన్నట్టు ఛార్జ్‌షీట్‌ను విడుదల చేయబోతోంది. ఇప్పటికే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహా పలువురు నేతలంతా ఇంటింటికీ వెళ్లి ఓటర్ తలుపు తడుతున్నారు. నవీన్ యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థి కారని, ఎంఐఎం నిర్ణయించిన వ్యక్తిగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం సహాయంతో జూబ్లీహిల్స్‌లో గట్టెక్కే ప్రయత్నాల్లో ఉందని ఆరోపిస్తున్నారు. పోటీలో బీఆర్ఎస్ లేనేలేదని, కేవలం ఈ పోటీ ఎంఐఎం, బీజేపీ మధ్యే ఉంటోందని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి లేకపోయినా చాలా మంచి చేస్తున్నామని జూబ్లీహిల్స్‌లో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డిని గెలిపిస్తే ప్రజలకు మరింత మంచి జరుగుతుందని తెలిపుతున్నారు. ఇలా మూడు పార్టీల ముఖ్య నేతలు ఒకేసారి జూబ్లీహిల్స్ బస్తీల్లో తిరుగుతూ ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. అయితే ఏదేమైనప్పటికీ జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచి మూడు రంగుల జెండా ఎగురవేయడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



# బీసీల కోసం రాజ్యాంగ సవరణ చేయాల్సిందే

- బీసీ జేఏసీ రాష్ట్రస్థాయి విస్తృత స్థాయి సమావేశం
- 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ
- నవంబర్‌లో పార్లమెంటు ముట్టడి చేపడతాం
- బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత బీజేపీ, కాంగ్రెస్ లదే
- బీజేపీ నేతగా కాదు బీసీ బిడ్డగా వచ్చానన్న ఈటల
- కేతేపల్లిలో ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షలు

**చట్టం, స్టేట్ బ్యూరో:**

బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఈనెల 20వ తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశంలోనే రాజ్యాంగ సవరణ చేసి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోద తెల్పాల్సిందేనని, లేదంటే గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీలు ఇక ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడాలని అఖిలపక్ష పార్టీల నేతలు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు సంయుక్తంగా హెచ్చరించారు. ఆదివారం, నవంబర్ 2వ తేదీన హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కళింగ కల్చరర్ సెంటర్ లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు భవిష్యత్ కార్యాచరణ పై బీసీ జేఏసీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించింది ఈ సమావేశానికి బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించగా, కో చైర్మన్ దాసు సురేష్ , కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణలు సమన్వయం చేశారు

ఉదయం 11 గంటలకు ప్రారంభమైన జేఏసీ సమావేశం సాయంత్రం 6 గంటల వరకు 7 గంటల పాటు సుదీర్ఘంగా కొనసాగింది సభ చాలా ఉత్కంఠ భరితంగా, సమాలోచనలతో దీర్ఘకాలిక వ్యూహం తో జరిగింది ఈ సమావేశం లో బీసీ సంఘాలు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ, న్యాయవాద, డాక్టర్స్, మేధావుల సంఘాల నేతలతో పాటు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల నుండి ప్రొఫెసర్లు, విద్యార్థి నాయకులు వేలాదిమంది హాజరయ్యారు

ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, మాజీ స్పీకర్ మధుసూదన్ చారి, మాజీ ఎంపీ వి హనుమంతరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మాల మానాడు జాతీయ అధ్యక్షులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్, ప్రముఖ సినీ నటులు ఆర్.నారాయణమూర్తి, సినీ దర్శకులు ఎన్ శంకర్, తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు జూలూరీ గౌరీశంకర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, పాల్గొని మాట్లాడారు.

బీసీ జేఏసీ సమావేశానికి బీజేపీ నేతగా తాను రాలేదని, ఒక బీసీ బిడ్డగా హాజరయ్యానని, బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ చేస్తున్నాం పోరాటానికి తన వంతు మద్దతు ఉంటుందని ఈటెల రాజేందర్ తెలిపారు దేశంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వచ్చిన తర్వాత రిజర్వేషన్లు లేని వర్గం అంటూ ఏదీ లేదని రిజర్వేషన్లు అనుభవిస్తున్న సామాజిక వర్గాలలో బీసీలకే అన్యాయం జరుగుతుందని దగా పడ్డ బీసీలు దండుగట్టే సమయం ఆసన్నమైందన్నారు బీసీ జేఏసీ



నాయకత్వం ఏ రాజకీయ పార్టీలో లేనటువంటి నిస్వార్థంతో నిజాయితీతో బీసీల కోసం ఉద్యమించేవారు బాధ్యత తీసుకోవాలని గమ్యాన్ని ముద్దాడె వరకు ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనుకకు తగ్గే ప్రసక్తి లేదని, రాహుల్ గాంధీ ఆదేశించిన విధంగానే కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో అసెంబ్లీలో చేసిన చట్టం అమలు చేయాలని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఇండియా కూటమి తరఫున ఒత్తిడి తీసుకువస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున త్వరలోనే అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలుస్తామని వారు అన్నారు బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ జేఏసీ చేస్తున్న పోరాటానికి బీసీ బిడ్డలుగా కాంగ్రెస్ పార్టీగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కాంగ్రెస్ నేతలు వి హనమంతరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మైనింగ్ చైర్మన్ ఈరవత్ అనిల్ వెల్లడించారు దశాబ్దాలుగా బీసీలకు రాజకీయంగా అన్యాయం జరుగుతూనే ఉందని పార్టీలను పక్కనపెట్టి బీసీలకు సామాజిక న్యాయం దక్కడానికి తెలంగాణలో మరో పోరాటాన్ని రూపొందించాలని వారు పిలుపునిచ్చారు బీసీ రిజర్వేషన్ల సాధనలో బీసీలు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదు అనే రీతిలో ఒక్కటే జట్టు గట్టి పోరాడాలని, టిఆర్ఎస్ పార్టీగా, బీసీ బిడ్డలుగా బీసీ జేఏసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు వెల్లడించారు తెలంగాణ ఉద్యమ తరాహాలోనే బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ముందుకు నడిపించాలని వారు సూచించారు

# సర్వే త్వరగా పూర్తి చేయాలి

- అధికారులు త్వరగా నివేదిక అందజేయాలి
- రైతులు ఆందోళన చెందవద్దు
- కలెక్టర్ స్నేహ శబరీష్

**చట్టం, హనుమకొండ:**

వరద ప్రభావిత కాలనీల్లో జరిగిన నష్టంపై సర్వేను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సర్వే బృందాలను కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సర్వే ప్రగతిని ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో ముంపునకు గురైన పలు కాలనీల్లో సిబ్బంది ఆదివారం సర్వే నిర్వహించారు. ముంపునకు గురైన కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి యాప్‌లో వివరాలు నమోదు చేశారు. 146 మంది సిబ్బంది 61 కాలనీల్లో జరిగిన నష్టంపై వివరాలు నమోదు చేస్తున్నారు. జరిగిన ఆస్తి, వస్తువులు, వాహనాల వివరాలతో కూడిన ఫొటోలను యాప్‌లో నమోదు చేశారు. ముంపు కాలనీల్లో జరిగిన నష్టం వివరాల నివేదిక ఆధారంగా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా పరిహారం అందనుంది. రాయపురా, ఇతర కాలనీలో సర్వే బృందాలు నమోదు చేస్తున్న వివరాలను ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ పరిశీలించారు. సర్వే బృందాలకు హనుమకొండ, కాజీపేట, హసన్‌పర్తి తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావ్ సింగ్, చల్లా ప్రసాద్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ మార్గనిర్దేశం చేశారు. సర్వే బృందాలు సేకరించిన వివరాలను కలెక్టరేట్‌లో కంప్యూటరీకరణ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాలు సోమవారం నాటికి ఆన్లైన్ చేయాలన్నారు.

**నివేదిక అందజేయాలి..**

మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన పంటల వివరాల అంచనాను అధికారులు త్వరగా పూర్తి చేసి నివేదికను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. హసన్‌పర్తి మండలం వంగపహాడ్ పరిధిలో దెబ్బతిన్న పంటలను కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. వంగపహాడ్, బైరాన్‌పల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులతో కలెక్టర్ మాట్లాడి జరిగిన పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, అధైర్య పడొద్దన్నారు. నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి నివేదించి పరిహారం అందేలా చర్యలు చేపడతామన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నష్టపోయిన పంటల వివరాలను అంచనా వేసి నివేదిక ఇవ్వాలన్నారు. బైరాన్ పల్లి వంగపహాడ్ గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్డును కలెక్టర్ పరిశీలించి త్వరగా మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. ఆమె వెంట ఏడీఏ ఆదిరెడ్డి, ఏవో అనురాధ, ఏఈఓ అనూష, రైతులు ఉన్నారు.



**ఊర చెరువు కట్టకు మరమ్మతులు పూర్తి..**

తెగిన గోపాల్‌పూర్ ఊర చెరువు కట్టకు సాగునీటిపారుదల శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. కాగా మరమ్మతు పనులు ఆదివారంతో పూర్తయ్యాయి. గత నెల 29న తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో గోపాల్‌పూర్ చెరువుకట్ట తెగిన విషయం తెలిసిందే. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు మట్టి, ఇసుక బస్తాలతో పూడ్చారు. చెరువు కట్ట మరమ్మతు, పునరుద్ధరణ చర్యలను సాగునీటి పారుదల శాఖ అధికారులు డీఈఈ కిరణ్ కుమార్, డీఈ హర్షవర్ధన్, ఏఈ నజ్మా ఖానం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

# శాడిస్ట్ ప్రిన్సిపాల్

- కానిస్టేబుల్ జుట్టుపట్టి ఈడ్చేసిన స్టూడెంట్స్
- రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో ఉద్రిక్తత
- ప్రిన్సిపల్ వేధిస్తున్నారని రోడ్లపైకి విద్యార్థినులు
- రహదారిపై మెరుపు ధర్నాకు దిగారు
- ప్రిన్సిపాల్ అక్రమాలకు పాల్పడుతుందన్నారు
- విద్యార్థినులతో ఓ మహిళా కానిస్టేబుల్ అత్యుత్సహం

**చట్టం, స్టేట్ బ్యూరో:**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ప్రిన్సిపల్ అక్రమాలు, విద్యార్థినీలకు వేధింపులపై విసిగిపోయిన నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు వందలాది మంది రోడ్లపైకి వచ్చి రహదారిపై మెరుపు ధర్నాకు దిగారు. ప్రిన్సిపాల్ శైలజ అవినీతి, అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. మెస్ సరుకుల తరలింపు, విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తుందని ఆరోపించారు. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలంటూ నడిరోడ్డుపై విద్యార్థినిల ధర్నాకు దిగారు. తమ దగ్గర లంచాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లయిన విద్యార్థుల నుంచి పరీక్షలు రాయడానికి రూ.పది వేల వరకు లంచాలు తీసుకుంటుందన్నారు. టీసీలు ఇవ్వడానికి రూ.3 వేల నుంచి రూ.5 వేలు వసూలు చేస్తోందన్నారు. ప్రిన్సిపాల్‌తో పాటు ఆమెకు సహకరిస్తున్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై గళమెత్తిన విద్యార్థినీలు పట్టణంలోని చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. విద్యార్థినులను ఆందోళన నుంచి ఆపడానికి అధ్యాపక బృందం విపరీతంగా ప్రయత్నం చేసింది. కానీ విద్యార్థినులు వారిని లెక్కచేయకుండా రోడ్లపైకి వచ్చి న్యాయం చేయాలి అంటూ నినదించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకుని ఆందోళన విరమింపజేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో విద్యార్థినులతో ఓ మహిళా కానిస్టేబుల్ అత్యుత్సహం ప్రదర్శించారు. వారితో వాగ్వాదానికి దిగారు. అదే సమయంలో సహనం కోల్పోయిన కానిస్టేబుల్ ఓ విద్యార్థినిపై చేయి చేసుకోవడంతో మిగతా విద్యార్థినులు ఆగ్రహానికి గురై మహిళా కానిస్టేబుల్‌పై తిరగబడ్డారు. ఈ క్రమంలో నడిరోడ్డుపై జుట్లు పట్టుకొని కానిస్టేబుల్, స్టూడెంట్స్ కొట్టుకున్నారు.

కొంతమంది విద్యార్థినీలు ఆమెపై దాడి చేశారు. తమకు అన్యాయం జరిగితే న్యాయం చేయాలని ఆందోళన చేస్తుంటే తమనే కొడతారా? అని విద్యార్థినులు ఈ సందర్భంగా పోలీసులను నిలదీశారు. కానిస్టేబుల్ పై దాడితో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. అదుపు చేసే క్రమంలో కానిస్టేబుల్‌తో వాగ్వాదం ఘర్షణకు దారితీసింది.ఈ ఘటనతో అక్కడున్న వారంతా నిశ్చేష్టులయ్యారు. జిల్లా కలెక్టర్ వచ్చి తమ సమస్యను పరిష్కరించేవరకు ఆందోళన విరమించేది లేదని విద్యార్థినులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థినులను పోలీసుల బలవంతంగా వాహనంలో ఎక్కించుకుని అక్కడి నుంచి తీసుకెళ్లారు.



విద్యార్థినుల ధర్నాతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో పోలీసులు వచ్చి విద్యార్థులను సముదాయించారు. అయినా వారు వినలేదు. కలెక్టర్ వచ్చే వరకు ఆందోళన చేస్తామన్నారు. ప్రిన్సిపల్ శైలజ తమను వేధిస్తుందని, ప్రభుత్వం నుంచి తమకు వచ్చే నిధులను వాడుకుంటోందని ఆరోపించారు. ప్రశ్నించిన విద్యార్థులను ఇంటర్నల్ పరీక్షలను రాయనివ్వలేదన్నారు.ఈ క్రమంలో మఫ్టీలో ఉన్న మహిళా కానిస్టేబుల్, విద్యార్థినుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఓ విద్యార్థినిపై ఆమె చేయి చేసుకుంది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థినులు కానిస్టేబుల్‌ను జుట్టు పట్టుకొని ఈడ్చుకెళ్లారు. అనంతరం పరిస్థితి ఉద్రిక్తతంగా మారడంతో పోలీసులు పలువురు విద్యార్థులను వాహనాల్లోకి ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# భారత సైనికులకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి



▶ **బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్**

**చట్టం న్యూస్ లింగంపేట్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భారత సైనికులను సిఎం రేవంత్ రెడ్డి అపహాస్యం చేస్తు కించపరిచేవిదసంగా మాట్లాడరని వెంటనే భారత సైనికులకు క్షమాపణ చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ డిమాండ్ చేసాడు, ముఖ్యమంత్రి మాటలకూ నిరసనగా బీజేపీ నేతలు ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధంచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్ మాట్లాడుతు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూరను అపహాస్యం పాలు చేసే విధంగా పాకిస్తాన్ పై బాంబులేసే దమ్ము లేని బిజెపి జూబ్లీ హిల్స్ ఎన్నికలలో ఓటర్ వార్మింగ్ బాంబ్ నిర్వహిస్తారా అని చెప్పి పాకిస్తాన్ కు మద్దతు ఇచ్చే విధంగా మాట్లాడుతూ ఈ దేశ సమగ్రతను సైనికులను కించపరిచే విధంగా ఒక సీఎం మాటలు ఉండడం రాష్ట్ర ప్రజలకి సిగ్గుచేటన్నారు. వెంటనే దేశ సైనికులకు ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన ఉత్తమమైనటువంటి మహిళ మేజర్లకు క్షమాపణ చెప్పలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పని ఎడల సీఎం ఇంటిని మరియు క్యాంప్ ఆఫీసును ఒకేసారి ముట్టడి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం ను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సాని దత్తు రాములు, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచంద్ర చారి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాజారాం బాలయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు రజనీకాంత్, మండల ఉపాధ్యక్షులు దురిశెట్టి రవి, అనిల్ కుమార్, సీనియర్ నాయకులు శివన్న గారి నవీన్ కుమార్, రాజారామ్ తల్వార్ సాయిలు, బీజేవైఎం నాయకులు రాకేష్, బుత్ అధ్యక్షులు అశోక్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**చట్టం గాంధారి;** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోనీ ఒడుసుల చిరంజీవి అనే వ్యక్తి మద్యంనికి బానిస కాగా తన కుటుంబ సభ్యులు మద్యం మానుకొని పని చేయమన్నందుకు రెండు రోజుల క్రితం ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి ప్రైవేటు హాస్పిటల్ కి వెళ్లి చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ప్రభుత్వ సలహాదారునిగ బోధన్ ఎమ్మెల్యేను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నియమితులైన మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకముగ కలిసి పూలమాలవేసి శాలువులతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతు గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తన వంతు అందించిన సేవలు గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నియమించి క్యాబినెట్ హోదా కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారుని హోదాలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు అందించి రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాటాపూర్ మాజీ సర్పంచ్ జావిద్, గంగా కృష్ణ, ధనుంజయ్, ఓడ్డెక్కల మోహన్, సురేందర్ గౌడ్, బోగిడి రవి, తదితరులు ఉన్నారు.

## సెంటర్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులు తిరిగి ప్రారంభం



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రం లోని సెంటర్ లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి .గత నాలుగు నెలల క్రితం సెంటర్ లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రోడ్డు కు ఇరువైపుల డ్రైనైజీ పనులు పూర్తి చేశారు.కానీ వర్ష కాలం ప్రభావంగా సెంటర్ లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ పనులు మందగించాయి.వర్షాలు తగ్గుముఖం పట్టడం తో సెంటర్ లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ పనుల తిరిగి ప్రారంభం అయ్యాయి.యువ జన కాంగ్రెస్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సెంటర్ లైటింగ్ మరియు రోడ్డు విస్తరణ పనులలో తప్పనిసరిగా నాణ్యత పాటించాలని, నాణ్యత విషయం లో రాజీ పడేది లేదని కాంట్రాక్టర్ లకు సూచించడం జరిగింది. త్వరలో ప్రజలకు సెంటర్ లైటింగ్ మరియు రోడ్డు అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దర్పల్ గంగాధర్, బిచ్కుంద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిల్ సెట్ కార్ ,సాయిని అశోక్, దర్పల్ సంతోష్, బందు పటేల్, చింతల్ హన్మండ్లు, సాయిని బస్వరాజ్, సీమ గంగారాం . తుకారం శంకర్ పటేల్ బొగడ మీద సాయిలు లింగురాం దశరథ్ స్వామి కలీం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించినా నాగుర్ల



**చట్టం/పరకాల ;** సంగెం మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన కద్దూరి స్రవంతి నరేష్ కుమార్తె. చిన్నారి నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరణ.(సారీ ఫంక్షన్ ). కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు గారు మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జెండా రాజేష్ మరియు తిరుపతి రెడ్డి, మోటే చిరంజీవి పురుషోత్తం శ్రీధర్ రెడ్డి ప్రశాంత్ జీవన్ నాగరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్...



**చట్టం / పరకాల ;** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి ఆదర్శనగర్ కు చెందిన ఎండి జాఫర్ నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై వాటర్ ప్లాంట్ స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు ప్రారంభించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సత్కరించారు. తమతో పాటు డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు గోపగాని శంకర్,గ్రామ ప్రధాన కార్యదర్శి షేకు మాషుక్,రజిత్ రెడ్డి,తాజుద్దీన్, గఫుర్,సాధిక్,బాబర్,వూరుగొండ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల



**చట్టం /పరకాల ;** జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై ఎలక్షన్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ఎర్రగడ్డ డివిజన్ లోని వివిధ కాలనీలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేలు, టీపీసీసీ స్పోక్స్ పర్సన్ సత్యం శ్రీరంగం మరియు పరకాల నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

## తోటి స్నేహితునికి మిత్రుల సహాయం



**చట్టం / పరకాల ;** నవబ్ పేట గ్రామానికి చెందిన పదవ తరగతి క్లాస్ మెంట్ అరుణ్ అక్క ఇటీవలే అనారోగ్యంతో చనిపోయిన సందర్భంగా పదో తరగతి మిత్రులు వాళ్లకు సహాయ సహకారాలు అందించి వారికీ వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**చట్టం /హనుమకొండ:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (03/11/2025) రోజున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు, నష్ట ప్రభావం పై ప్రాథమిక అంచనా కోసం సర్వే చేస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నాటి ప్రజావాణి రద్దు కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రకటనలో వెల్లడించారు.

## వివరాల నమోదును పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**చట్టం /హనుమకొండ:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో హనుమకొండ లోని పలు కాలనీల్లో వరద ముంపుతో ఇండ్లు, సామగ్రి, ఇతరత్రా నష్టం కలుగగా శనివారం సర్వే బృందాలు సేకరించిన వివరాలను కలెక్టరేట్ కార్యాలయంలో కంప్యూటరీకరణ చేస్తుండగా ఆదివారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. డేటా ఎంట్రీ సిబ్బంది ముంపు కాలనీల్లో నష్టపోయిన వారి వివరాలను నమోదు చేస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సేకరించిన అన్ని వివరాలను డేటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. సర్వే వివరాలను సోమవారం నాటికి ఆన్లైన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావ్ సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

## దొంగలించిన సొమ్మును అమ్మడానికి వచ్చిన ఇద్దరు దొంగల అరెస్ట్

▶ **48 గంటల్లో కేసు చేదించిన వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది**




**చట్టం / నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న దొంగతనాన్ని పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించి, నిందితులను పట్టుకుని తమ సత్తా చాటుకున్నారు. దొంగలించిన సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.తేదీ 31102025 అర్ధరాత్రి సమయంలో ఎరుకలవాడ ప్రాంతంలోని ఓ ఇంటిలోకి చొరబడి, బీరువా పగలగొట్టి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, రూ.1500 నగదు, ఒక మొబైల్ ఫోన్ దొంగిలించిన ఇద్దరు నిందితులు. అతర్ బైగ్ అలియాస్ మీర్జా అతర్ బైగ్ అలియాస్ అత్తు (21), షేక్ అజ్మాద్ అలియాస్ అహూ (24), వీరు గంజ్ మార్కెట్ లో అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా పోలీసులు పట్టుకున్నారు. విచారణలో, వీరు మందు, గుట్కా, సిగరెట్ వంటి చెడు అలవాట్లకు బానిసై, డబ్బు కోసం ఒంటరిగా కనిపించే వారిపై దాడులు చేసి, డబ్బు లేదా విలువైన వస్తువులు దోచుకునేవారని పోలీసులు తెలిపారు.వారి వద్ద నుండి బంగారు ముక్కు పుడక, ఉంగరం, వెండి కడియాలు, ఒత్తులు, Vivo స్మార్ట్ ఫోన్, రూ.1500 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో ఒకడు అతర్ బైగ్ ఇటీవలే జైలు నుండి విడుదలైనట్లు కూడా వెల్లడించారు.ఈ కేసును సీఐ రఘుపతి పర్యవేక్షణలో ఎస్ఐ జి. మహేష్, ఏఎస్ఐ షకీల్, కానిస్టేబుళ్లు గంగారం, ప్రభు రాజ్ చురుకైన విచారణతో చేధించారు. వీరిని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి అభినందించారు.

## భారీ వర్షా ల వల్ల తలలు బాదుకుంటున్న రైతులు



**చట్టం /నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజులు భారీ వర్షాల వల్ల ఆరుగాలం పంట పండించిన రైతులు నేడు తలలు బాదుకుంటున్నారు. వివరాల్లోకెళ్తే భారీ వర్షాల నేపథ్యంలో కోతకు వచ్చినారా వారిని రైతులు కోసి ఎండబెట్టి 17% శాతం తేమ వచ్చేవరకు ఎండబెట్టారు. 17% తేమ వచ్చిన తర్వాత కొన్ని గంటల్లో ఎండబెట్టిన వరిని అమ్మేసే తరుణంలో భారీ వర్షాలు తడిసి ముద్ద చేశాయి. బోరుమని వెలిపిస్తున్న రైతు ఏం చేయలేక ఎవరికీ చెప్పుకోలేక తనలో తాను వినిపిస్తున్నారు. కొంతమంది రైతుల ధాన్యము భీకరమైన వర్షాల వల్ల నిజామాబాద్ జిల్లా ఎడిపల్లి మండల కేంద్రంలో గల తానాకలనిజామాబాద్ జిల్లా ఎడిపల్లి మండల కేంద్రంలో గల తానాకలన్ గ్రామంలో రైతుల వడ్లు నీళ్లలో కొట్టుకుపోవడం ఆ కొట్టుకపోయిన వడ్లను రైతులు అతి కష్టంగా చేతులతో ఆ ఉన్న కొబయటకు తీసుకువచ్చేన్ని వడ్లని బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అయినా సరే ఆ ప్రయత్నం విఫలం కావడంతో ఆ వడ్లన్నీ నీళ్లలో కొట్టుక పోవడం చూసి ఆ రైతు విలువలాడిపోతున్నాడు. చేసేదేమీ లేక రైతు తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు. ఇకనైనా ప్రభుత్వం, అధికారులు ఈ రైతులను ఆదుకోవాలని పలు రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## సమాచార హక్కు చట్టం గ్రామ కన్వీనర్ గా అనిల్




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** సమాచార హక్కు చట్టం (RTI) ఉద్యమాన్ని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ (UFR) కొత్త అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన అనిల్‌ను గ్రామ కన్వీనర్‌గా నియమించినట్లు మండల కన్వీనర్ బండారి కుమార్ యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ "పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం తప్పనిసరి. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధం. గ్రామ స్థాయిలో ఈ చట్టాన్ని ప్రజలందరికీ చేరువ చేస్తూ, హక్కుల సాధన కోసం కృషి చేస్తాను" అని తెలిపారు. అలాగే, తనను ఈ బాధ్యతకు ఎంపిక చేసిన మండల కన్వీనర్ కుమార్ యాదవ్‌కి, మండల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రభుత్వ పనితీరులో పారదర్శకత తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని యునైటెడ్ ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు.

## బాసర ఆలయంలో "కార్తీక" సందడి



**చట్టం, బాసర :** భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు తెలంగాణ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ కర్ణాటక సోదర దూర ప్రాంతాల నుండి రైలు బస్సు మార్గాన కాకుండా తమ తమ ప్రత్యేక వాహనాలలో తరలివచ్చారు. కార్తీక మాస శుభ సందర్భంగా ముందుగా పుణ్య గోదావరి నదిలో స్నానాలు ఆచరించి నది ఒడ్డున సురేశ్వర ఆలయంలో భక్తులు దర్శించుకుని అనంతరం నేరుగా అమ్మవారి దర్శనానికి బయలుదేరారు. అక్కడ ప్రత్యేక క్యూ లైన్ లో నిలబడి అమ్మవారి దర్శనానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ముందుగా కార్తిక దీపాలు వెలిగించి. అమ్మవారి గర్భగుడిలో ప్రత్యేక కుంకుమార్చన పూజలతో పాటు తమ తమ చిన్నారులకు అక్షర శ్రీకారాలు దించారు. కార్తీక మాసంలో ప్రతి ఆలయంలో ముఖ్యంగా శివునికి దర్శించుకుంటారు అదేవిధంగా మహాలక్ష్మి సరస్వతి అమ్మవార్లకు దర్శించుకోవడానికి భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు చేపట్టి కార్తిక దీపాలను వెలిగించడంతో ఆలయంలో ఒకేసారి భక్తుల రద్దీ నెలకొంది, ఈ కార్తీక మాసంలో దీపాలు వెలిగించడం వలన కుటుంబ సభ్యులతో పాటు పెళ్లి కానీ వనితాలు వారి కోసం ఈ కార్తీకమాసం చాలా శుభదాయకమని ఈ మాసంలో కొందరు ఉపవాస దీక్షలు చేపట్టి ప్రతి రోజు ఉదయం సాయంత్రం దీపాన్ని వెలిగించి అనుష్క ఉంటారు. దీనితో గోదావరి నదితోపాటు బాసర ఆలయంలో ఎటు చూసినా భక్తుల రద్దీతో కిటకిటలాడింది అంతేకాకుండా ఆలయ వసతి గృహాలు లడ్డు ప్రసాదం కుంకుమార్చన అర్జిత సేవల నుండి భారీ సంఖ్యలో ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ భక్తాంజనేయ భజన మండలి వార్షికోత్సవం



**చట్టం, శంకరపట్నం :** కరీంపేట గ్రామంలో శ్రీ భక్తాంజనేయ భజన మండలి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవమును ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద శనివారం రాత్రి శ్రీ భక్తాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక భజన కార్యక్రమంలో మండలంలోని 8 భజన మండల్లలోని సుమారు 100 మంది భజన భక్తులు పాల్గొని భజన గీతాలు ఆలపించారు. భజన పాటలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భజన కళాకారులను కమిటీ సభ్యులు సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆడెపు శ్రీనివాస్, రాసమల్ల శ్రీనివాస్, గంపల బాలరాజు, సంబు శ్రీనివాస్, మెడిశెల్మల శ్రీనివాస్, మెరుగు రాజు, గోపి శ్రీనివాస్, ఏగుర్ల సంపత్, మంతెన శ్రీనివాస్, సంబు తిరుపతి, వనపర్తి ప్రశాంత్, ఆడెపు బాలరాజు, వనపర్తి జగదీశ్వర్ సంబు రవిలతో పాటు ఆహ్వానితులు తనకు ఓంకారం, వనపర్తి మల్లయ్య, భూపతి నాగభూషణం, శంకర్ లింగం, తాటికొండ సదానందం, గాజుల శ్రీనివాస్ లతో పాటు వివిధ గ్రామాల భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రార్థనల నడుమ ఆత్మల దినోత్సవం



**చట్టం / ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి సి.యస్.ఐ. చర్చ్ ప్రాంగణంలో ఆదివారం క్రైస్తవ సోదరులు సమస్త ఆత్మల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాధులను పూలతో అలంకరించి, దీపాలను వెలిగించి మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు. చర్చ్ ప్రెస్బిటర్ ఇన్‌చార్జ్ రెవ. ఇ. ప్రభావర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మృతుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీస్తుని స్తుతిస్తూ ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాపర్టీ సెక్రటరీ మంత్రి సాల్మాన్ రాజ్, ప్రొఫెషనల్ ఎడ్యుకేషనల్ సెక్రటరీ కారంగుల సుజిత, పాస్టరేట్ సెక్రటరీ సి. హెచ్. యాకోబ్, ట్రెజరర్ విజయ్, స్టూవర్ట్, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ మిత్రుడు నాగరాజుకు ఆర్థిక చేయూత

▶ **మానవత్వంతో ముందుకు వచ్చిన గూడ్స్ వెహికల్ యూనియన్ సభ్యులు**




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: –** ప్రమాదంలో గాయపడ్డ తోటి మిత్రుడికి షాద్‌నగర్ గూడ్స్ వెహికల్ యూనియన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే...సుమారు 15 రోజుల క్రితం యూనియన్ సభ్యుడు నాగరాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఆయన తల భాగంలో తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న యూనియన్ సభ్యులు ఐక్యంగా ముందుకు వచ్చి నాగరాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా గూడ్స్ వెహికల్ యూనియన్ తరపున రూ.30,000 రూపాయలను ఆయన కుటుంబ సభ్యులకి అందజేశారు. నాగరాజు త్వరగా కోలుకోవాలని అందరూ ఆకాంక్షించారు.మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన యూనియన్ సభ్యులకు కుటుంబీకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విధాత్రి ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పోచారం, కాసుల



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన విధాత్రి ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు మరియు బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయకులు యాజమాన్య సభ్యులైన పత్తి రాము, పత్తి లక్ష్మణ్, పత్తి నవీన్ కుటుంబ సభ్యులను అభినందించి, నూతన వ్యాపార యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రుద్రూర్ మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో

**ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**



**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ ప్రాంతంలో గడప గడప ప్రచారంలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా రాజ్ ఠాకూర్ ప్రజలను కలుసుకుని, కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆశయాలకు తగిన విధంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉందని తెలిపారు. పార్టీ అభ్యర్థిని ఘన విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## తడక జగదీశ్వర్ గుప్తా ఇంటిని సందర్శించిన వైఎస్ఆర్సిపి నేతలు

▶ **వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన శ్యామల**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** వైఎస్ఆర్సిపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ గుప్త ఇంటిని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధులు శ్యామల, కారుమూరి వెంకట్ రెడ్డి సందర్శించారు. ఆదివారం కొప్రాలోని శృంగేరి శంకర మఠంలో స్వామి వారిని దర్శించుకున్న అనంతరం రామకృష్ణాపురం లోని జగదీశ్వర్ గుప్తా ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా ఇంటి ప్రాంగణంలోని వైయస్సార్ విగ్రహం కి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వం పరిపాలన గాలికి వదిలేసి అక్రమ కేసులతో కాలం వెళ్ళదీస్తుందని అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com